సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి

- డీఈఓ భిక్షపతి


శిక్షణ క్యాక్రమంలో మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

రామగిరి, ఫిబ్రవరి 10: మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అందుకోసం శిక్షణ శిబిరాలు దోహద పడతాయని డీఈఓ బి.భిక్షపతి సూచించారు. నల్లగొండలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో భాషోపాధ్యాయులకు 'ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానల్స్' ఉపయోగించే అంశంపై నిర్వహించిన శిక్షణను ఆయన ప్రారంభించి మాట్లాడారు. చాక్ పీస్ వాడకుండా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి విద్యార్థులకు విద్యను అందించాలన్నారు. ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానల్‌తో విద్యార్థులకు సులభంగా పాఠ్యంశాలు అర్థమయ్యేలా బోధించవచ్చన్నారు. ఈ నెల 11, 12 తేదీల్లో జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని సబ్జెక్ట్ టీచర్స్‌కు స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణలో రిసోర్స్‌పర్సన్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 11న తెలుగు, హిందీ, ఇంగ్లిష్, ఉర్దూ, 12న గణితం, భౌతిక, జీవ, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష సెక్టోరియల్ అధికారి ఆర్.రామచంద్రయ్య, రిస్పోర్స్‌పర్సన్లు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

- జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్

రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి10 : ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు ఎప్పటికప్పుడు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. హాజరు పట్టిక, మందుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీ వరకు నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికెట్ల కోసం అన్ని రకాల చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, ఫార్మసీ సూపర్‌వైజర్ డాక్టర్ మమత, మధుసూదన్, వైద్య సిబ్బంది ఉన్నారు.

వరిని నేరుగా విత్తితే అధిక లాభాలు

- కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు

రైతు పంట పొలాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రావు, రైతులు

త్రిపురారం, జనవరి 10: నేరుగా వరి విత్తడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు అన్నారు. నేరుగా విత్తే పద్ధతిపై సోమవారం మండలంలోని నీలయగూడెం రైతు వేదికలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల కొరత అధిగమించడానికి, పెట్టుబడి శాతం తగ్గించడానికి నేరుగా విత్తే పద్ధతి ఉపయోగపడుతుందన్నారు. నేరుగా విత్తిన తరువాత 15 రోజులు నీటిని సక్రమంగా పెట్టి తీయడం, కలుపు తీయడం చేయాలని సూచించారు. అనంతరం కేవీకే సహకారంతో నేరుగా విత్తే విధానం అనుసరిస్తున్న రైతు కల్యాణచక్రవర్తి పంట పొలాన్ని రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు, కేవీకే విద్యార్థులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అసిస్టెంట్ రిజిస్టర్ మురళి

హాలియా, ఫిబ్రవరి10 : హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో కొత్తపల్లి సహకార సంఘం ఆధ్వరంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని అసిస్టెంట్ రిజిస్టర్ మురళి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట దిగుబడులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తపల్లి సహకార సంఘం కార్యదర్శి రావుల సత్యం, మండల వ్యవసాయ అధికారి సరిత, హాలియా మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ఏఈఓ కల్యాణి సిబ్బంది పాల్గొన్నారు.

రిటైర్డ్ ఏఎస్ఐ మృతికి మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు సంతాపం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 10: పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన రిటైర్డ్ ఏఎస్ఐ సిగిలంబట్ల సత్యనారాయణ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులు వేరే దేశంలో ఉండడంతో మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో భద్రపర్చారు. సోమవారం ఆయన మృతదేహాన్ని మిర్యాలగూడ పట్టణంలోని స్వగృహానికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి వారి నివాసానికి వెళ్లి సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట ఆంగోతు హతీరాం నాయక్, చౌగాని భిక్షంగౌడ్, ఎండీ.షోయబ్, ఎలగుబెల్లి కృష్ణమూర్తి ఉన్నారు.

వీడని నారాయణరెడ్డి మృతి మిస్టరీ

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 10 : గుడిపల్లికి చెందిన నారాయణరెడ్డి మృతిపై నెలకొన్న మిస్టరీ ఇంకా వీడలేదు. ఆదివారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన నారాయణరెడ్డి రాత్రి తన వ్యవసాయ బావిలో శవంగా కనిపించాడు. అతడి ఒంటిపై గాయాలు ఉండడంతో పోలీసులు హత్యగా భావిస్తున్నారు. నారాయణరెడ్డిని హత్య చేయాల్సిన అవసరం ఎవరికుందనే విషయంపై విచారణ చేపడుతున్నారు. సంఘటనా స్థలాన్ని సీఐ ధనుంజయ పరిశీలించి క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. సోమవారం గ్రామంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం నారాయణరెడ్డి అంత్యక్రియలు గుడిపల్లిలో ముగిశాయి.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
1. MAHINDRA JEETO PLUS 16 BS VI TS29TB2258
2. TATA ACE HT PLUS BS VI TS29TB3243
3. PIAGGIO APE CITY NXT+CNG BSVI TS29TB7835
4. BAJAJ RE DIESEL BS VI AP39VC8815
5.PIAGGIO APE CITY NXT+CNG BSVI TS29TB7828
Cell No. 7337351819
D.No.797, 1st Floor Bharath Reddy Complex, Main Road, Kodada, Suryapet (Dist.), 508206

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | రామన్నపేట: 9182777638

సమయ పాలన పాటించకుంటే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ఇద్దరి సిబ్బందికి షోకాజ్ నోటీసులు

మిర్యాలగూడ : ఏరియా ఆస్పత్రిలో వైద్యులు, రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ/దామరచర్ల, ఫిబ్రవరి 10: ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. సోమవారం రాత్రి ఆమె మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రితో పాటు దామరచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. వైద్యుల, సిబ్బంది హాజరు, మందుల స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. దామరచర్ల పీహెచ్‌సీలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు సిబ్బందికి షోకాజ్ నోటీసులు అందించాలని డీఎంహెచ్‌ఓను ఆదేశించారు. మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించే సాధారణ ప్రసవాలు, ఓపీ, ఇన్ పేషెంట్ల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది ఆస్పత్రికి సకాలంలో వచ్చి ప్రజలకు మెరుగైన వైద్యులు సేవలు అందించాలన్నారు. మాతా, శిశు మరణాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, ఆస్పత్రిలో అన్ని రకాల మందులను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తాసీల్దార్ హరిబాబు, వైద్యులు ఉన్నారు.

ఉదయ సముద్రం కాల్వ పరిశీలన

నార్కట్‌పల్లి : మండలంలోని బ్రహ్మణ వెల్లెంల శివారులో ఉన్న ఉదయ సముద్రం కాల్వ పనులను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం పరిశీలించారు. ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించిన ఆమె పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. బ్రహ్మణ వెల్లంల బ్యాన్సింగ్ రిజర్వాయర్‌కు అనుబంధంగా ఉన్న చౌడంపల్లిలోని పెద్ద బావి కుంటను పరిశీలించారు. ఆమె వెంట ఆర్‌డీఓ, నీటిపారుదల శాఖ ఈఈ ఉన్నారు.

12లోగా పేర్లు నమోదు చేసుకోవాలి

రామగిరి, ఫిబ్రవరి 10: ఎంజీయూలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో భాగంగా విద్యార్థులకు ఈ నెల 13న నిర్వహించే పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఈ నెల 12లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఎంజీయూ ఎస్సీ, ఎస్టీ సెల్ చైర్మన్ పి.మద్దిలేటి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ఎంజీయూ ఎస్సీ, ఎస్టీ సెల్ నిర్వహకులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.సంధ్య, కె.మాధురి, జి.సరితను సంప్రదించాలని కోరారు.

మామిడాల మాజీ సర్పంచ్ మృతికి మండలి చైర్మన్ సంతాపం

తిప్పర్తి, ఫిబ్రవరి10: మామిడాల మాజీ సర్పంచ్ కందిమల్ల రాజిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సోమవారం ఆయన స్వగ్రామం యాపలగూడెం వెళ్లి రాజిరెడ్డి మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ పాశం రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ పాశం సంపత్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి నాయకులు ఉన్నారు.

'ఆయిల్ పామ్ సాగుచేసిన రైతులకు డ్రిప్ అందించాలి'

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి10 : గుడిపల్లి మండలంలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు రాయితీపై డ్రిప్‌లు అందించాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గుడిపల్లి మండలంలో దాదాపు 40 ఎకరాలలో రైతులు అయిల్‌పామ్ మొక్కలు నాటి డ్రిప్ పరికరాల కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. డీడీ తీసిన రైతులకు డ్రిప్ పరికరాలు అందించాలని కోరారు.

ఆర్థిక సాయం

కట్టంగూర్, ఫిబ్రవరి 10 : మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ చెందిన ఏర్పుల యాదయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ సోమవారం పరామర్శించారు. దాంతో పాటు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఊట్కూరి నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, నాయకులు మేకల రమేశ్, గుండాల మల్లేశ్, చిట్యాల రాజిరెడ్డి, మేడి వెంకన్న, యాదయ్య ఉన్నారు.

రేషన్ బియ్యం దందా చేసిన వారిపై పీడీ యాక్ట్ : డీటీ

మర్రిగూడ, ఫిబ్రవరి10 : రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తూ దందా చేసిన వ్యక్తులపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని పౌరసరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. సోమవారం మర్రిగూడ శివారులో ఆటోలో రేషన్‌బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రహసనం చేసే రేషన్ డీలర్లపై కూడా క్రిమినల్ కేసు నమోదు చేస్తామన్నారు. ప్రజలు రేషన్ బియ్యాన్ని వినియోగించుకోవాలని, వాటిని అమ్మడం నేరమని స్పష్టం చేశారు.

పీజీ పరీక్ష కేంద్రాల తనిఖీ

రామగిరి, ఫిబ్రవరి 10 : ఎంజీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు కోర్సుల పీజీ పరీక్ష కేంద్రాలను ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సోమవారం తనిఖీ చేశారు. యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, సైన్స్ కళాశాలలో జరుగుతున్న పరీక్షలను ఆయన పరిశీలించారు. పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఆయన వెంట సీఓఈ జి.ఉపేందర్‌రెడ్డి ఉన్నారు.

సకాంలో డాటా ఎంట్రీ పూర్తిచేయాలి

నకిరేకల్, ఫిబ్రవరి10 : రేషన్ కార్డుల దరఖాస్తుల డాటా ఎంట్రీని సకాలంలో పూర్తిచేయాలని ఇన్‌చార్జి డీఎస్ఓ రాజశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నకిరేకల్ మున్సిపాలిటీ కార్యాలయంలో, తాసీల్దార్ కార్యాలయంలో రేషన్ కార్డుల డాటా ఎంట్రీని ఆయన పరిశీలించారు. ప్రజాపాలన, గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఎంట్రీ రేపటి వరకు పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య, తాసీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్, డీటీసీఎస్ జ్యోతి ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశా

- టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్

రామగిరి, ఫిబ్రవరి 10: గతంలో ఎమ్మెల్సీగా పనిచేసిన కాలంలో ఉపాధ్యాయుల అనేక సమస్యలను పరిష్కరించానని, ఈ సారి కూడా తనను గెలిపించి మరో అవకాశం కల్పిస్తే మరిన్ని సమస్యలు పరిష్కరిస్తానని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. సోమవారం ఆయన 33 ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్జీ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, జాక్టోతో పాటు ఇతర ఉపాధ్యాయ సంఘాల నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎంఎస్ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం మొదలుకొని ప్రత్యేక రాష్ట్రంలోనూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడానికి కృషి చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలతో సంబంధం లేకుండా ఉపాధ్యాయులంతా తన వెంటనే ఉన్నారని పేర్కొన్నారు. టీచర్స్ తన వెంటనే నడుస్తున్నారని, బహుజనులకు అండగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ ఐఏఎస్ టి.చీరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, జాక్టో చైర్మన్ సదానంద్‌గౌడ్, నాయకులు కృష్ణుడు, చెన్నయ్య, రాధాకృష్ణ, యాకమల్లు, బ్రిజేశ్, గీతాంజలి పాల్గొన్నారు.

శ్రీపాల్‌రెడ్డికి మద్దతుగా భారీ ర్యాలీ

నామినేషన్ అనంతరం జరిగిన సభలో మాట్లాడుతున్న శ్రీపాల్‌రెడ్డి

రామగిరి, ఫిబ్రవరి 10: నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పీఆర్‌టీయూ బలపర్చిన పింగిళి శ్రీపాల్‌రెడ్డి సోమవారం కలెక్టరేట్‌లో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయం, ఎన్జీ కళాశాల, రామగిరి సెంటర్ మీదుగా గడియారం సెంటర్, కలెక్టరేట్ వరకు వేలాది మంది ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏచూరి గార్డెన్స్‌లో నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్‌రెడ్డి, ప్రతినిధులు బక్కపురం మోహన్‌రెడ్డి, పి.వెంకట్‌రెడ్డి, సుంకరి భిక్షంగౌడ్, మోడల్ సూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తరాల జగదీశ్, పీఆర్‌టీయూ నల్లగొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డీవీఎస్ ఫణికుమార్, మేక జాన్‌రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, ఎస్.రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికి తీసేందుకే క్రీడలు : సీఐ

క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న సీఐ కొండల్‌రెడ్డి

శాలిగౌరారం, ఫిబ్రవరి10 : క్రీడాకారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు క్రీడలు దోహదపడతాయని సీఐ కొండల్‌రెడ్డి అన్నారు. మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం యువతకు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతలకు సోమవారం మండలంలోని వల్లాల మోడల్‌స్కూల్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎస్ఐ సైదులు, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, పీడీలు అంజయ్య, జ్యోతి, మల్లేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్‌కు నల్లమోతు సిద్ధార్థ పరామర్శ

జలంధర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 10: పట్టణంలోని రామచంద్రగూడెం 13వ వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమలగిరి వజ్రం తండ్రి జలంధర్ ఇటీవల మృతి చెందారు. సోమవారం స్థానిక ఎస్ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్లో జరిగిన సంతాప కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ పాల్గొని జలంధర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఇలియాస్, ఐల వెంకన్న, మాజిద్, సాధినేని శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్ నాయుడు, అన్నపర్తి గంగాధర్, నాగభూషణం, చిరంజీవి, ఈశ్వరాచారి, కూనల గోపాలకృష్ణ, సాంబశివరావు, నాయకులు ఉన్నారు.

రవీంద్రనాథ్‌కు బెస్ట్ ఇమిటేటెడ్ ఆర్టిస్ట్ అవార్డు

అవార్డు అందుకుంటున్న సినీ కళాకారుడు రవీంద్రనాథ్

అడవిదేవులపల్లి, ఫిబ్రవరి 10: అడవిదేవులపల్లికి చెందిన కూరాకుల రవీంద్రనాథ్ ధర్మచక్రం సినిమాలో అచ్చంనాయుడు క్యారెక్టర్ చేసి మెప్పించినందుకుగానూ బెస్ట్ ఇమిటేటెడ్ ఆర్టిస్ట్ అవార్డు లభించింది. సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫెస్టివల్ టాలెంట్ అవార్డుల ప్రదానోత్సవంలో ఆయకు అవార్డును అందించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ తనకు అవార్డు లభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం ఎనిమిది సినిమాల్లో నటిస్తున్నానని, అందులో నాలుగు సినిమాల్లో మెయిన్ విలన్‌గా చేయబోతున్నానని తెలిపారు.

వీధి కుక్కలకు స్టెరిలైజ్

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 10: మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో కుక్కడ బెడదను నివారించేందుకు వాటిని పట్టుకొని స్టెరిలైజ్ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ తెలిపారు. కుక్కల బెడద నివారంచాలని ప్రజలు అనేక మార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో సోమవారం వాటిని పట్టుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పట్టుకున్న కుక్కలను జిల్లా కేంద్రంలోని స్టెరిలైజేషన్ కేంద్రానికి పంపి ఇంజెక్షన్లు ఇప్పిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియ వల్ల కుక్కలు కరిచే అవకాశాలు ఉండవని, కరిచినా ఎలాంటి ప్రమాదం ఉండదన్నారు.

వైద్యవిద్యార్థి మృతికి రవీంద్రకుమార్ సంతాపం

జ్ఞానేశ్వర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 10 : కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన వైద్య విద్యార్థి బత్తుల జ్ఞానేశ్వర్ మృతికి మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని వారి ఇంటికి వెళ్లి జ్ఞానేశ్వర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట రైతుబంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షుడు రమావత్ తులసీరాంనాయక్, మాజీ వార్డు సభ్యులు పెదిశెట్టి సత్యనారాయణ, జవహర్‌లాల్, తొట్లపల్లి శ్రీను, వరికుప్పల పాండు, వెంకటేశ్వర్లు, వెంకటయ్య ఉన్నారు.

మహా కుంభమేళాలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల

ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాకు ఆదివారం వెళ్లిన నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అక్కడ్లి త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు. అనంతరం కుంభమేళాకు వచ్చిన స్వామీజీల ఆశీర్వాదాలు తీసుకున్నారు.

జాతీయ క్రీడలకు మహిళా కానిస్టేబుల్

జాతీయ క్రీడలకు ఎంపికైన శాలినిని సన్మానిస్తున్న ఎస్ఐ

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 10: పోలీస్ జాతీయ క్రీడలకు కనగల్ పోలీస్‌స్టేషన్ మహిళా కానిస్టేబుల్ బేబి శాలిని ఎంపికైనట్లు కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపారు. సోమవారం స్టేషన్‌లో శాలినిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 7 నుంచి 11 వరకు హర్యానాలో జరిగే జాతీయ పోలీస్ క్రీడల్లో ఆమె మన రాష్ట్రం తరపున వాలీబాల్ ఆడనున్నట్లు తెలిపారు.

ముగిసిన మినీ సరస్ ఫెయిర్

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 10: వారం రోజులుగా జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణమండపంలో నిర్వహించిన మినీ సరస్ ఫెయిర్ సోమవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా మహిళలు తమ ఉత్పత్తులు తీసుకొచ్చి మినీ సరస్ ఫెయిర్‌లో ప్రదర్శించడం ద్వారా తమ ప్రతిభను చాటుకున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంశా పత్రాలు అందించారు. కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం సత్యనారాయణ, ఫిషరీస్ ఏడీ చరిత, డీపీఎంలు, ఏపీఎంలు, ఏపీడీలు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా బ్లాస్టింగ్ ప్రమాదంలో వద్దిపట్ల వాసి మృతి

ఆంజనేయులు(ఫైల్)

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి10 : ఆంధ్రప్రదేశ్‌లోని చ